నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సునీతా విలియమ్స్**

భారతీయ మూలాలున్న వ్యోమగామి, 58 ఏండ్ల సునీతా విలియమ్స్ మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లారు. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక ద్వారా 25 గంటలు ప్రయాణించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఆమెతో పాటు 61 ఏండ్ల బచ్ విల్‌మోర్ కూడా ఈ యాత్రలో ఉన్నారు. పలు వాయిదాల తర్వాత జూన్ 4న ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ వ్యోమనౌకను ప్రయోగించారు.

nipuna
Every Wednesday Free Supplement
7 ఆగస్టు 2024
పేజీలు 8

# తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024

## తెలంగాణ రాష్ట్ర సరిహద్దులు

- తెలంగాణ జనాభా పరంగా దేశంలో 12వ స్థానంలో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 350.4 లక్షల మంది ఉన్నారు. విస్తీర్ణం 1,12,077 చ.కి.మీ. విస్తీర్ణంలో 11వ స్థానంలో ఉంది.
- గోదావరి పరీవాహక ప్రాంతం తెలంగాణలో 79 శాతం ఉంది.
- కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో 69 శాతం ఉంది
- రాష్ట్రంలో 620 మండలాలు, 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

### స్థూల ఆర్థిక ధోరణులు

- ప్రస్తుత ధరల వద్ద స్థూల విలువ జోడింపు (జీఎస్‌వీఏ- గ్రాస్ స్టేట్ వ్యాల్యూ యాడెడ్) రాష్ట్రంలో రంగాల వారీ భాగస్వామ్యం (2023-24)

| రంగం | భాగస్వామ్యం |
|---|---|
| వ్యవసాయం, అనుబంధ రంగాలు | 15.8 శాతం |
| పారిశ్రామిక రంగం | 18.5 శాతం |
| సేవా రంగం | 65.7 శాతం |

**తలసరి ఆదాయం**

- 2014-15- రూ.1,24,104
- 2023-24- రూ.3,47,299

**అప్పు**

- 2014-15- రూ.72,658 కోట్లు
- 2023-24- రూ.6,71,751 కోట్లు
- 2014-15 నుంచి 2023-24 వరకు రాష్ట్ర అప్పు పెరుగుదల 824.5 శాతం

**తలసరి అప్పు**

- 2014-15- రూ.20,251
- 2023-24- రూ.1,76,360

### పబ్లిక్ ఫైనాన్స్

- రాబోయే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ రంగాలకు నిధులను కేటాయించారు.
- వ్యవసాయం- రూ.19,746 కోట్లు
- విద్య- రూ.21,389 కోట్లు
- వైద్య, ఆరోగ్యం- రూ.11,500 కోట్లు
- నీటిపారుదల- రూ.28,024 కోట్లు
- ట్రాన్స్‌కో, డిస్కమ్‌లు- రూ.16,825 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి- రూ.40,080 కోట్లు
- పురపాలక పరిపాలన- రూ.11,692 కోట్లు
- ఎస్సీ సంక్షేమమం- రూ.21,874 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.13,313 కోట్లు
- బీసీ సంక్షేమం- రూ.8,000 కోట్లు
- మైనారిటీ సంక్షేమం- రూ.2,262 కోట్లు

**వ్యవసాయం, అనుబంధ రంగాలు**

- ప్రస్తుత ధరల ప్రకారం స్థూల రాష్ట్ర విలువ జోడింపు (జీఎస్‌వీఏ)నకు వ్యవసాయ రంగం వాటా 4 శాతం పెరిగింది.
- 2022-23 (తొలి సవరించిన అంచనాలు)- రూ.2,03,247 కోట్లు
- 2023-24 (ముందస్తు అంచనాలు)- రూ.2,11,422 కోట్లు



**వ్యవసాయ కమతాలు**

- 2021-22 వ్యవసాయ గణన (11వ) ప్రకారం రాష్ట్రంలో సగటు కమత పరిమాణం 2015-16లో 1 హెక్టారు నుంచి 0.89 హెక్టార్లకు తగ్గింది.
- వ్యవసాయాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా, వ్యవసాయ రుణ మాఫీ పథకం, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**ఉద్యానవన రంగం**

- పంట ఉత్పత్తిని పెంచడం, రైతుల ఆదాయాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు కృషి చేస్తుంది.
- నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (ఎన్ఎంఈవో-వోపీ) పథకం కింద 2024-25లో లక్ష ఎకరాలను సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని బడ్జెట్ రూ.348.81 కోట్లు.

**పశుపోషణ రంగం, మత్స్య సంపద**

| | |
|---|---|
| గొర్రెలు | 190.63 లక్షలు |
| కోళ్లు | 799.99 లక్షలు |
| బర్రెలు | 42.26 లక్షలు |
| మేకలు | 49.35 లక్షలు |
| పశువులు | 42.31 లక్షలు |
| పందులు | 1.78 లక్షలు |

- 2024-25 నుంచి 2028-29 వరకు ప్రణాళిక- 3.50 లక్షల ఎకరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.1279.53 కోట్లు
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో తలసరి గుడ్ల లభ్యత 392 ఉండగా, మాంసం తలసరి లభ్యత 23.97 కిలోలు ఉంది.

**అడవులు, పర్యావరణం**

- రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24 శాతంగా ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వంతో ఒక ప్రధాన కార్యక్రమం కొనసాగుతుంది.
- ఈ కార్యక్రమం రెండు ప్రధాన ప్రాంతాలపై దృష్టి సారిస్తుంది. నోటిఫైడ్ అటవీ ప్రాంతాల్లో, నోటిఫైడ్ ప్రాంతాల వెలుపలి ప్రాంతాల్లో కార్యక్రమాలు.
- 2024-25లో 2002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1009 లక్షల మొక్కలు, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 637 లక్షల మొక్కలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో 134 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సామాజిక మౌలిక సదుపాయాలు, అభివృద్ధి**

- ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), వెనుకబడిన తరగతులు (బీసీ), మైనారిటీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుంది.
- ఆరోగ్యం, విద్య సేవలను మెరుగుపరచడం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య అభివృద్ధిని సాధించడంపై ప్రాధాన్యత ఉంది.

**సంక్షేమం**

- ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం-2017 ప్రవేశ పెట్టింది.
- 2023-24లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్సీ ఎస్‌డీఎఫ్)- రూ.36,750.48 కోట్లు, ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో 23.03 శాతం. దీనిలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.14,648.94 కోట్లు ఖర్చు చేశారు.
- ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్టీ ఎస్‌డీఎఫ్) రూ.15,232.62 కోట్లు అందుకుంది. ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో 9.45 శాతం వాటాను కలిగి ఉంది. షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేశారు.
- ప్రభుత్వం కల్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం కింద 18 సంవత్సరాల పైబడిన పెళ్లి కాని బాలికలకు వారి వివాహ సమయంలో రూ.1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలకు కూడా ఈ పథకం విస్తరింపజేశారు.

**2023-24లో ఈ పథకం లబ్ధిదారులు**

| వర్గం | లబ్ధిదారుల సంఖ్య | పంపిణీ మొత్తం |
|---|---|---|
| ఎస్సీ | 23,636 | రూ.236.67 కోట్లు |
| ఎస్టీ | 17,715 | రూ.177,38 కోట్లు |
| బీసీ/ఈబీసీ | 83,067 | రూ.831.64 కోట్లు |
| మైనారిటీ | 41.858 | రూ.419.13 కోట్లు |

**విద్య, నైపుణ్యాభివృద్ధి**

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ఒక అంతర్జాతీయ పాఠశాలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.
- ఈ అంతర్జాతీయ పాఠశాలలు విద్యార్థులు ఉన్నతస్థాయి విద్యను పొందేలా, అధునాతన విద్యా సౌకర్యాలు, పాఠ్యాంశాలను అందిస్తాయి.
- యువతకు నైపుణ్యాలను పెంచడం కోసం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో మొదటి స్కిల్ యూనివర్సిటీని స్థాపించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది?

**ఆరోగ్యం**

- రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సంరక్షణ కవరేజీని ఆర్థిక వెనుకబడిన వర్గాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు.
- దీనిలో 1,672 వైద్య విధానాలు, 32 ప్రత్యేక సేవలు ఉన్నాయి. ప్రస్తుతం 364 ప్రైవేట్ ఆస్పత్రులతో సహా 1406 ఆరోగ్య సౌకర్యాలను పథకం కింద ఎంప్యానెల్ చేశారు.

**స్త్రీ, శిశు అభివృద్ధి**

- సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్) ద్వారా ఇప్పుడు అంగన్‌వాడీ సేవల ప్రాజెక్టుగా పిలుస్తున్నారు. 33 జిల్లాలోని 149 ప్రాజెక్టుల్లో పని చేస్తుంది.
- రాష్ట్రంలో 37,000 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకనామిక్ సర్వే**

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి**

- సమాజంలోని వివిధ బలహీన వర్గాలను రక్షించేందుకు రూపొందించిన సమగ్ర భద్రతా వలయంగా 'చేయూత' పెన్షన్ పథకం ప్రారంభించారు.
- ఈ పథకంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవీ, ఫైలేరియాతో తో బాధపడుతున్న వ్యక్తులు, అసమర్థులైన నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, పేద బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, డయాలసిస్ రోగులకు పెన్షన్ ఇస్తున్నారు.
- 2023, డిసెంబర్ నుంచి 2024, మే వరకు పెన్షన్‌దారుల అన్ని వర్గాల్లో 43 లక్షల మంది లబ్ధిదారులకు రూ.5774.15 కోట్లు పంపిణీ చేశారు.

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్**

- కలుషితమైన మూసీ నదిని పునరుజ్జీవింపజేయడం, దాని ఆర్థిక, సాంస్కృతిక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించింది.

**ఆర్థిక మౌలిక సదుపాయాలు**

- మౌలిక సదుపాయాల కారణంగా పారిశ్రామిక, సేవ రంగాల్లో ఉపాధి, ఆదాయ వృద్ధి పెంచుతున్నాయి.
- పారిశ్రామిక రంగంలో టెక్స్‌టైల్స్, తయారీ రంగం నుంచి ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. దీని ద్వారా రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి పెరగడంలో సహకారం అందిస్తుంది.
- 2023-24లో జీఎస్‌డీపీలో సేవ రంగం వాటా ప్రస్తుత ధరల్లో 65.7 శాతానికి చేరింది. భారతదేశ జీడీపీలో సేవ రంగం వాటా 54.9 శాతం ఉంది.

**రవాణా**

- 2024, మార్చి 12న హైదరాబాద్ జంట నగరాల్లో 25 ఈ-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణను ప్రారంభించారు.
- 500 సిటీ ఈ-బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) మోడల్‌లో సప్లయ్ చేయడానికి టీజీఎస్ఆర్‌టీసీ ఒప్పందం చేసుకుంది. 500 ఇంటర్ సిటీ ఈ-బస్సుల విస్తరణ 2024, అక్టోబర్ నాటికి పూర్తి కానుంది.

**పరిశ్రమలు**

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగ సహకారం స్థూల రాష్ట్ర విలువ జోడింపు దాదాపు 18 శాతం వద్ద స్థిరంగా ఉంది. 2023-24 ముందస్తు అంచనాల ప్రకారం ఇది 18.5 శాతం వద్ద ఉంది.

**ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌వీఏ పారిశ్రామిక రంగం వాటా**

- 2022-23 (మొదటి సవరణ)- రూ.2,25,653 కోట్లు
- 2023-34 (ముందస్తు అంచనా)- రూ.2,48,505 కోట్లు
- 2022-23 నుంచి 2023-24 వరకు పెరుగుదల 10.1 శాతంగా నమోదయ్యింది.

**2023-24లో ఉపరంగాల వారీగా వృద్ధి**

1) గనులు, క్వారీలు- 10.5 శాతం
2) తయారీ రంగం- 9.6 శాతం
3) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర వినియోగ సేవలు- 10.3 శాతం
4) నిర్మాణ రంగం- 10.9 శాతం

- తక్కువ వృద్ధిరేటు, తయారీ రంగంలో ఉండగా, బలమైన వృద్ధి రేటు నిర్మాణ రంగంలో నమోదు చేసుకుంది.

**సేవలు**

- 2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం ఉపరంగాల వృద్ధి
- వర్తకం, మరమ్మతు సేవలు, వైద్య రంగాల్లో- 20.81 శాతం
- హోటళ్లు, రెస్టారెంట్లు- 14.8 శాతం
- రవాణా, స్టోరేజీ, కమ్యూనికేషన్, ప్రసార సంబంధిత సేవలు- 15 శాతం

## మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణ రాష్ట్రం జనాభా పరంగా దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?
   1) 12 2) 10 3) 9 4) 8
2. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఎంత విస్తీర్ణంలో, దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?
   1) 1,11,077 చ.కి.మీ., 10
   2) 1,12,077 చ.కి.మీ., 11
   3) 1,10,077 చ.కి.మీ., 9
   4) 1,09,077 చ.కి.మీ., 8
3. గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాలు తెలంగాణలో వరుసగా ఎంత శాతంలో ఉన్నాయి?
   1) 69, 79 2) 89, 99
   3) 79, 69 4) 49, 59
4. రాబోయే ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయానికి ఎంత నిధులు కేటాయించారు?
   1) రూ.18,746 కోట్లు
   2) రూ.17,746 కోట్లు
   3) రూ.16,746 కోట్లు
   4) రూ.19,746 కోట్లు
5. 2021-22 వ్యవసాయ గణన (11వ) ప్రకారం రాష్ట్రంలో సగటు కమత పరిమాణం 2015-16లో 1 హెక్టారు నుంచి ఎన్ని హెక్టార్లకు తగ్గింది?
   1) 0.89 2) 0.79
   3) 0.69 4) 0.59

**జవాబులు**

1-1, 2-2, 3-3, 4-4, 5-1

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

